**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 327 | శుక్రవారం 04-07-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## అలిగిన ఎమ్మెల్యేలకు ఖర్గే బుజ్జగింపులు

**హైదరాబాద్, జులై 03:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చోటు దక్కని అసంతృప్త ఎమ్మెల్యేలను బుజ్జగించే పనిలో ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే నిమగ్నమయ్యారు. గురువారం రాత్రి తాజ్ కృష్ణా హెూటల్‌లో ఖర్గేను ఎమ్మెల్యేలు ప్రేమసాగర్ రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలు నాయక్ తదితరులు విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా తాము మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నామని పార్టీ అధినేత ఖర్గేకు వివరించారు. ఈ సందర్భంగా వారితో ఖర్గే కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఆ క్రమంలో తొలుత ఖర్గేతో ప్రేమసాగర్ రావు సమావేశమయ్యారు. కేబినెట్‌లో చోటు కల్పించలేమంటూ ప్రేమ సాగర్ రావుకు ఖర్గే స్పష్టం చేశారు. అయితే చీఫ్ విప్ హెూదా కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ఆఫర్‌ను ఆయన తిరస్కరించారు. అనంతరం అక్కడి నుంచి ప్రేమ సాగర్ రావు అలిగి వెళ్లిపోయారు. దీంతో ఆయన్ను బుజ్జగించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రంగంలోకి దిగారు. మరోవైపు రెడ్డి సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం ఉండక పోవచ్చని పలువురు ఎమ్మెల్యేలకు ఖర్గే స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. దీంతో మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి రామ్మోహన్ రావులు అసంతృప్తిగా బయటకి వెళ్లిపోయారు. అలాగే మంత్రివర్గంలో సీనియర్లకు అవకాశం కల్పించాలని ఖర్గేను సుదర్శన్ రెడ్డి కోరారు. దీంతో ఆయనకు సైతం ఖర్గే సమాధానం ఇచ్చినట్లు సమాచారం.

## బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు

**మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



**హైదరాబాద్ జులై 3 :** ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య తగ్గింది. ప్రసార మాధ్యమాల ద్వారా అమ్మవారి కళ్యాణాన్ని లక్షలాది మంది భక్తులు వీక్షించారు. రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయి భక్తులు ఇబ్బందులు పడ్డారు. అన్ని శాఖల అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కు అభినందనలు తెలిపారు.

# లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ

- సెప్టెంబర్ 30 ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు

## త్వరలోనే మోగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నగరా



**హైదరాబాద్, జూలై 3,**

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికల నగరా మోగనుందని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.**

తెలంగాణలో పల్లెల్లో త్వరలోనే ఎన్నికల జాతర మ్మొదలు కానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు సీఎంను కలవగా.. వారితో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గచ్చిబౌలి, బాగ్ లింగంపల్లిలోని తమ ట్రస్ట్ భవనాలకు పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరగా.. ఈ విషయాన్ని పరిశీలిస్తానని సీఎం హామీ ఇచ్చారు. సేవాభావంతో పనిచేస్తున్నందున పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరారు.కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. సెప్టెంబర్ 30, 2025లోపు సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ప్రభుత్వం 30 రోజులు, ఎన్నికల సంఘం 60 రోజులు సమయం కోరినప్పటికీ న్యాయస్థానం 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. తెలంగాణలో సర్పంచుల పదవీకాలం 2024 ఫిబ్రవరి 1న ముగియగా, మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది జనవరి 26న పూర్తయ్యింది.అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ, 50 శాతం రిజర్వేషన్లు మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్లపై తర్జనభర్జన పడుతోంది. చట్టప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఖరారు కాకుంటే పార్టీ తరపున అయినా అమలు చేయాలని భావిస్తోంది.

మిగతా 5లో...

## బౌద్ధ సంప్రదాయం ప్రకారమే కొత్త దలైలామా ఎంపిక..

చైనా పాత్ర ఏం ఉండదన్న టిబెట్ ఆధ్యాత్మిక గురువు..



5 లో..

# మనం కలిసి ప్రయాణిస్తున్నాం..

## ఘనాతో ప్రధాని మోదీ



**అక్రా (ఘనా) జులై 3:** రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ ద్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. నిన్న(బుధవారం) సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.

## అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన కేసీఆర్

**హైదరాబాద్, జులై 03:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన



సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా, వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు సీజనల్ జర్వం ఆయన్ని ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది. అయితే గురువారం నాడు ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసానికి కుటుంబసభ్యులతో కలిసి కేసీఆర్ చేరుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో చేరారు. అదీకాక.. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ విచారణ అనంతరం కేసీఆర్.. నేరుగా తన ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌కు వెళ్లారు. ఆ తర్వాత ఇవాళ తన ఫామ్ హౌస్ నుంచి నేరుగా నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అయితే అక్కడ కేసీఆర్‌కు డాక్టర్లు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కానీ మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని.. అందుకు ఆసుపత్రిలో చేరాలంటూ సూచించారు. దీంతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో కేసీఆర్ చేరారు.

## ఏసీబీ విచారణకు ఐఏఎస్ అరవింద్ కుమార్



5 లో..

హైదరాబాద్, జులై 3: ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఏసీబీ ఎదుట హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి మూడోసారి ఏసీబీ విచారణకు వచ్చారు ఐఏఎస్. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో నిధుల బదలాయింపులో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ గుర్తించింది. హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పని చేస్తూ నిధులను మళ్లించినట్టుగా ఆరోపణలు ఉన్నాయి.

## ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదు

**స్పష్టం చేసిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ**

**న్యూడిల్లీ జూలై 3**

దేశంలో ఇటీవలే ఆకస్మిక మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. చిన్న పిల్లల నుంచి యుక్త వయసువారు, వృద్ధులు ఇలా వయసుతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారు. డ్యాన్స్ చేస్తూ, ఆటలు ఆడుతూ ఇలా అప్పటి వరకూ బాగానే ఉన్న వాళ్లు.. ఒక్కసారిగా కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు వదులుతున్నారు. ఎక్కువగా గుండెపోటుతోనే మరణాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా కొవిడ్ అనంతరం ఈ మరణాలు అధికమయ్యాయి. దీంతో కొవిడ్ వ్యాక్సిన్ల వల్లే ఈ మరణాలు సంభవిస్తున్నాయంటూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలపై కేంద్రం తాజాగా స్పష్టతనిచ్చింది. ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), ఢిల్లీ ఎయిమ్స్ సంయుక్తంగా లోతైన అధ్యయనాన్ని చేపట్టాయి.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తాం

**బీహార్,జూలై 3**

బీహార్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పుకు ఆమ్ ఆద్మీ పార్టీ మంచి ఆప్షన్?గా ఉంటుందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ క్రమంలో వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీపై ఆధారపడకుండా ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికలకే పరిమితం అని, అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ స్వతంత్రంగా పాల్గొంటుందని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ గురించి ఆయన సమాధానమిస్తూ, మాకు కాంగ్రెస్‌తో ఎలాంటి పొత్తు లేదన్నారు కేజ్రీవాల్. మాకు కాంగ్రెస్‌తో పొత్తు ఉంటే, వారు విసావదర్ (గుజరాత్ అసెంబ్లీ నియోజకవర్గం)లో ఎన్నికల్లో ఎందుకు పోటీ చేస్తారని ప్రశ్నించారు. మమ్మల్ని ఓడించడానికి బీజేపీ కాంగ్రెస్‌ను విసావదర్‌కు పంపిందని వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ చేసిన ఈ ప్రకటన బీహార్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు, ఆమ్ ఆద్మీ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు, బీహార్‌లోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మాత్రమే తన ఉనికిని చాటుకుంది.

# 6 వ తేదీన ఉప ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## టీపీసీసీ సభ్యులు గుగులోతు దస్రు నాయక్



**తొవ్వ ,కేసముద్రం,జూలై 03:** మండలం లోని కాట్రపల్లి గ్రామం భవాని గడ్డ తండా ఈనెల 6 వ తేదీన కేసముద్రం మండల కేంద్రంలోని జరగబోయే భారీ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని టిపిసిసి సభ్యులు గుగులోతు దస్రు నాయక్ పిలుపు నిచ్చారు.గురువారం నాడు కాట్రపల్లి గ్రామంలోని ఎస్సీ దళిత వాడలలో మరియు భవాని గడ్డ తండ జిల్లెల్ల తండా శివ శంకర్ నగర్ తండాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలను కలిసి వారు మాట్లాడుతూ..ఈనెల 6 వ తేదీన కేసముద్రం మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేయుచున్న శుభ సందర్భంలో ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి , ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్, కి రాష్ట్ర గ్రామీణ శాఖ మాత్యులు దనసరి సీతక్కకి, స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ కి, ఎంపీ బలరాం నాయక్ కి, స్వాగతం పలుకుతూ. కేసముద్రం మండల కేంద్రంలోని ఉన్న అన్ని గ్రామ గ్రామాల ప్రజలు దళిత గిరిజనులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, మరియు భవాని గడ్డ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# యూరియాకు బదులు నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలి

తొవ్వ ,కేసముద్రం ,జులై 03:కేసముద్రం మండలంలోని వెంకటగిరి గ్రామం చంద్రు తండా, మహమూద్ పట్నం,కేసముద్రం విలేజ్ గ్రామాల వ్యవసాయ పంట క్షేత్రాలను, గురువారం సహాయ వ్యవసాయ సంచారకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి. వెంకన్న మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి రైతులకు పలు సలహాలు సూచనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులు పంట అవసరాలకు మేరకు మాత్రమే యూరియా మరియు ఇతర ఎరువులను వినియోగించాలని సూచించారు.అధిక మోతాదులో ఎరువుల వాడకం వలన భూమి దెబ్బ తినడమే కాకుండా రైతులకు అధిక ఖర్చులు పెరిగి నష్టాలు వస్తాయని, యూరియాకు బదులుగా నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని అదేవిధంగా పచ్చిరొట్ట ఎరువులు,పశువుల ఎరువులు, చెరువు మట్టి వినియోగాన్ని పెంచి భూసారన్నీ కాపాడాలని సూచించారు.అనంతరం పత్తి మరియు వరి నారుమడులను, జీలుగా వేసిన పంట క్షేత్రాలను సందర్శించి పురుగు మందుల వినియోగం వివిధ పంటలలో ఆశించే చీడపీడల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులు మూస పద్ధతులను విడనాడి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఇచ్చి కోతుల బెడద లేని ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలని వారు సూచించారు.కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మండలంలోని ప్రతి రైతు సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టినటువంటి ఫామ్ రిజిస్ట్రీ కార్యక్రమంలో పాల్గొని వారికి ఉన్నటువంటి భూమి వివరాలు ఆధార్ వివరాలు మొబైల్ నెంబర్ కు అనుసంధానం చేసుకొని ఆయా కస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులచే ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసుకుని 11 అంకెల ప్రత్యేక రైతు గుర్తింపు ఐడిని పొందాలన్నారు.ఈ యొక్క ఐడి సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టే ప్రతి పథకానికి అనుసంధానం అవుతుంది కాబట్టి ప్రతి రైతు ఫామ్ రిజిస్టర్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎం శ్రీనివాస్, డి రాజేందర్, కే రవి వర్మ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## -జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి

**తొవ్వ ,కేసముద్రం,జులై 03**

:కేసముద్రం లోని మున్సిపాలిటీ కార్యాలయంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో గురువారం నాడు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఇంచార్జ్ ప్రభాకర్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడికి గురి చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తెలంగాణను రాష్ట్రంలోని కార్మిక, ఉద్యోగ వర్గం జయప్రదం చేయాలని అన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మిక వర్గ శ్రమను బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం సమరశీల పోరాటల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చింది పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చింది. ఈ కోడు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీనపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించక పోగా ఉన్న ఉద్యోగాలు ప్రైవేట్ పరం చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. అత్యున్నత న్యాయస్థానం కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల



రూపాయలు ఇవ్వాలని చెప్పినా కూడా కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికుల కడుపు కొడుతుందని అన్నారు. కనీస వేతనాలు అమలుకై కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోదులను రద్దు చేయాలని కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్, బిర్రు కనకలక్ష్మి ,అక్బర్, కొమ్ము భాస్కర్, సంతోష్, సుగుణ, రమ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను మార్చాలని వినతి



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి :జులై 03**

వలిగొండ మండలం లోని అరూరు గ్రామంలో బొలుగు భాగ్యమ్మ భర్త ఉప్పలయ్య తమ ఇంటి వద్ద ఉన్న ట్రాన్స్ఫారం ఉండడం ద్వారా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నామని అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం కరెంట్ షాక్ తో నాలుగు గొర్రెలు చనిపోయాయి. మూడు రోజుల క్రితం నాకే కరెంట్ షాక్ రావడంతో రావన్నపేట ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందాను. ఇట్టి విషయంపై విషయం పైన ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన ఎలాంటి స్పందన లేకపోవడం మరియు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , ఏఈ ఈ విషయం పైన వెంటనే స్పందించి ఇక్కడి నుండి తీసివేయాలని కోరుతుంన్నామని తెలిపారు.. కొరితల కరుణాకర్ రైస్ మిల్ ఓనర్ తన అవసరం కోసం బాధితురాలు ఇంటి వద్ద అమర్చడం వలన, ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎలాంటి స్పందన లేకపోవడం వలన ఇప్పటికి అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నామని ఇప్పటికైనా తొలగించకపోతే మా ఎరుకల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వలిగొండ సబ్ స్టేషన్ దగ్గర ధర్నా చేయడంతో పాటు ఎస్టీ ఆక్ట్ కింద కూడా కేసు నమోదు చేస్తామని బాధితురాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చిలకల మర్రి కనుక చారి, బండి రవి కుమార్ , ఆవుల సత్యనారాయణ, ఆవుల స్వామి బండారినరసింహారెడ్డి, ఆవుల బిక్షపతి, బోగారం దాసు, పోలేపాక చేమ్మయ్య, మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దాచారం ఉన్నత పాఠశాలలో చెట్టు - అమ్మ కార్యక్రమం



యాదాద్రి జిల్లా: మోత్కూరు: తోవ్వ ప్రతినిధి: జులై 03

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దాచారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం చెట్టు - అమ్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య హాజరై మాట్లాడుతూ ఓ చెట్టు లాగా నిస్వార్థంగా జీవించాలని అన్నారు. మొక్కలను నాటుతూ వాటి వలన మనం ఉపయోగం పొందుతూ ముందు తరాలకు కూడా వాటి ఫలితాలను అందించాలని అన్నారు. మొక్కల వలన వాతావరణ కాలుష్యం అంతరించిపోతుంది, స్వచ్ఛమైన గాలి మనకి లభిస్తుంది. అమ్మలా లాలిస్తూ మనకోసమే జీవిస్తుంది. అందుకే చెట్టు ఎప్పుడూ అమ్మ అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చెట్ల వలన ఉపయోగాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది.సుదీర్ రెడ్డి



**తొవ్వ : 3 జులై,ఎల్బీనగర్ ప్రతినిధి**

బాధిత తండ్రి రాము గారికి 1,50,000 రూపాయల ఎల్.ఓ.సీ.ఆందజేస్తున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి. చంపాపేట డివిజన్ పరిధిలోని చిలకలబస్తీకి చెందిన నిఖిత గారు కీళ్ల నొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## కేసముద్రం ఏ మార్ట్‌లో

# పట్టపగలే చోరీ

**తొవ్వ,కేసముద్రం,**



జూలై 03:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో యూనియన్ బ్యాంక్ ఎదురుగా ఏ మార్ట్ లో పట్టపగలే చోరి జరిగిన సంఘటన గురువారం చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం ఏ మార్ట్ లో మధ్యాహ్నం ఓ మహిళ సామాగ్రి కొనుగోలు చేయుటకు వచ్చి చోరికి పాల్పడినట్లు తెలిపారు. గతంలో పలు మార్లు జరిగిందని,సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగతనం చేసిన మహిళనుగుర్తించినట్లు,మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.అనంతరం పోలీసులకు సమాచారం అందించమని పోలీసులు సీసీ కెమెరాలో రికార్డ్ అయినదాన్ని పరిశీలించారని,చోరికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని పేర్కొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సజ్జు భాయ్ నియామకం



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: జులై 03**

బీసీసంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన పంజా సజావర్ అలీ సజ్జు భాయ్ ని నియమిస్తూ బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్య గురువారం నాగారం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు న్యాయం జరిగేంత వరకు వివిధ పద్ధతులలో ఉద్యమాలు చేయడమే తమ విధానం అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదని 76 ఏళ్ల తర్వాత కూడా చట్టసభలలో వాటా కోసం పోరాడాల్సిన పరిస్థితి ఉందన్నారు . విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ సజావుగా జరగాలని అన్నారు. చట్టసభల్లో 50 శాతం వాటా కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని. గ్రామా మండల జిల్లా కమిటీలు వేసి బీసీ సంఘాలను మరింత పటిష్టం చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని ఎల్లయ్య పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజా సజ్జు భాయ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు జాతీయ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల ఎల్లయ్యకు కృతజ్ఞతలు తెలిపారు .తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. బీసీ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని బీసీ కులాల ఐక్యత కోసం బీసీల హక్కుల సాధన కోసం వారి సంక్షేమానికి అభ్యున్నతికి నా వంతుగా కృషి చేస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల నాయకులు బెలిదే నాగేశ్వర్ , పోలు నాగయ్య, పలుసం రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీత్ల పండుగను బంజారా గిరిజనులందరం ఒకేసారి జరుపుకుందాం

## బీజేవైఎం మండల అధ్యక్షులు బాదావత్ సురేష్ నాయక్

**తొవ్వ, నెల్లికుదురు, జులై 02**



బంజారా గిరిజనులు ఎంతో పవిత్రంగా జరుపుకునే సీత్ల భవాని (దాటుడు) పండుగను వేరువేరు తేదీల్లో కాకుండా అందరం ఒకేసారి ఈనెల 8న మంగళవారం రోజున జరుపుకుని జాతి ఐక్యతను చాటుదామని బిజెపి యువమోర్చా మండల అధ్యక్షులు బాదావత్ సురేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించడం, ప్రేమించడం, గిరిజనుల ప్రత్యేకత అని, గిరిజనుల కట్టుబొట్టు, వేషధారణ ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రమైనవని అన్నారు. అదేవిధంగా పండుగ సందర్భంగా పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుందని ఏడుగురు అమ్మవార్లు కాళీమాత, తులజా భవాని, మేరమ్మ యాడి, (జగదాంబ మాత), సీతమ్మ మాత, మంత్రాల్ మాత, హింగ్లాజ్ మాత,ద్వాల్ ఆంగల్ యాడీలను కొలువు తీర్చే ప్రజలు, పంట పైర్లు, పశువు, సంపద ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఆషాఢ మాసం శుక్లపక్షం మొదటి లేదా రెండవ మంగళవారం గిరిజన జాతి శోభా ఉట్టిపడేలా సీత్ల పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు. కావున అందరం ఒకేసారి జరుపుకొని గిరిజనుల ఐక్యతను చాటుదాం అన్నారు.

# బయ్యారం విలేకరిపై దాడి పిరిపందల చర్య

## డబ్ల్యూ జేఐ జిల్లా అధ్యక్షుడు నాయిని ఇంద్రారెడ్డి

**తోవ్వ, బయ్యారం, జులై 03బీ**



బయ్యారం బిగ్ టీవి విలేకరిగా పనిచేస్తున్న పిల్లల నరసింహా రావు పై బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడాన్ని డబ్ల్యూజేఐ మహబూబాబాద్ శాఖ అధ్యక్షుడు నాయిని ఇంద్రారెడ్డి గురువారం తీవ్రంగా ఖండించారు .ఎవరు, ఎవరిపై ఏ రూపంలో అయినా భౌతిక దాడులకు పాల్పడడం అనేది, అటవీక చర్య అని, దానిని సభ్యసమాజం ఆమోదించదని డబ్ల్యూజేఐ మీడియా ముఖంగా తెలుపుతున్నాం.పిల్లల నరసింహా రావు పై ఎవరు దాడిచేసిన వెంటనే పోలీసులకు బేషరతుగా లొంగిపోవాలని ,డబ్ల్యూజేఐ హెచ్చరిస్తోంది. ఇలాంటి దాడులకు పాల్పడితే చట్టం క్షమించజాలదని, అన్యాయం అక్రమాలు జరిగాయని తెలిసినప్పుడు వాటి పరిష్కారానికి మనం మన రాజ్యాంగ వ్యవస్థ ద్వారా అనేక మార్గాలు ఏర్పాటు చేసుకున్నామని, ఇలాంటి సందర్భాల్లో చట్టాన చట్టాన్ని ఆశ్రయించాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, డబ్ల్యూజేఐ తెలుపుతోంది. ఇలాంటి దాడులకు పాల్పడే పిరికి చర్యలు కేవలం ఆటవిక చర్యలు గానే నేటి సమాజం భావిస్తుందని అన్నారు.పోలీసులు కూడా వెంటనే స్పందించి నిందితులను నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి కటకటాల్లోకి పంపించాలని, పోలీసు వ్యవస్థ ను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కోరారు .ఈ సంఘటన పై రాష్ట్ర నాయకత్వం, ఉపాధ్యక్షులు అనిల్ రావు దేశాయ్ న్యాలకొండ ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకొని,ఆ కుటుంబానికి మరింత ధైర్యం నింపాలని, బాధితుడికి ఫోన్ లో పలుకరించి సమస్యను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కపిల్, సుమన్ రెడ్డి, రమేష్, రాష్ట్ర నాయకులు అయోధ్య తదితరులు పాల్గొన్నారు

# ఆయన వద్దన్నాడు-ఈయన కాదన్నాడు

## -ఇక చావే శరణ్యం

**తొవ్వ గార్ల జూలై 03బీ**

అటు ప్రేమించినవాడు, ఇటు కట్టుకున్నవాడు ఇద్దరు వేధించడంతో ఇక చావే శరణ్యం అని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గార్ల మండలంలోని ముల్కనూరు గ్రామంలో చోటుచేసు కుంది. ఖమ్మం జిల్లా తిరుమలా యపాలెంకు చెందిన పులిగుజ్జి కవిత కుమార్తె శైలేజ సతీష్ ని వివాహం చేసుకుని ఇద్దరు పిల్లను కని సాఫీగా సంసారం సాగిస్తున్న తరుణంలో కంపాటి శ్రీరామ్ అనే వ్యక్తికి దగ్గరై తరచు ఫోన్ మాట్లాడుతూ ప్రేమలో పడ్డారు. ఇది ఇలా ఉండగా ఆమె తనని వివాహం చేసుకోవాలని కోరగా ఆమెతో పాటు పిల్లలు వద్దని ఆయన తిరస్కరించాడు. పిల్లల పరిస్థితి ఏంటని అడగగా అది నాకు అనవసరం అని ఆమెను దెప్పిపొడిచి ఆమెను మానసికంగా వేధించగా కట్టుకున్న భర్త నీ అక్రమ సంబంధం నాకు తెలుసు నువ్వు నాకు అవసరం లేదని వేధించగా చేసేది ఏది లేక ఆమె ఎలుకలమందు తాగగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ధరణి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అమె తండ్రి తెలిపిన వివరలపై సతీష్, శ్రీరామ్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు గార్ల ఎస్సై రియాజ్ పాషా తెలిపారు.



# అభ్యాసన నైపుణ్యాలు, పర్యావరణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జులై 3:**

పఠనాభి వృద్ధికి పాఠశాల లు తీసుకుంటున్న చర్యలు బాగున్నాయి అని జిల్లా కలెక్టర్ అభినందించారు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం మండల ప్రజా పరిషత్ అప్పర్ ప్రైమర్ స్కూల్, బ్రాహ్మణపల్లి, (లక్ష్మీపురం), మండల ప్రజా పరిషత్ స్కూల్ కొమ్ముగూడెం లలోని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాల ఆవరణంలో సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు,ఈ సందర్భనలో విద్యార్థుల హాజరు, అభ్యాసన సామర్థ్యాలు, తరగతి గదుల్లో బోధనా పరిస్థితులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణై సమగ్రంగా సమీక్షించారు.విద్యార్థుల పఠనాభివృద్ధికి పాఠశాలలు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అభినందించారు.ప్రత్యేకంగా కొమ్ముగూడెం పాఠశాలలో పర్యావరణ పరిక్షణకు గుర్తుగా కలెక్టర్ ఒక మొక్కను నాటినారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దడం జరుగుతుందని, అనేక సౌకర్యాలు కల్పిస్తూ అత్యుత్తమ సాంకేతిక విద్య బోధనలు అందించడం కోసం విద్యాశాఖను బలోపేతం చేస్తుందని అన్నారు,

# పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి టి డబ్ల్యూ ఓ సౌజన



**తొవ్వ, ఖానాపూర్, జూలై, 03:**

జిల్లాలోని గిరిజన ప్రాథమిక పాఠశాల లో పిల్లలు విద్యార్థులు సంఖ్య పై, పనితీరు పై వచ్చిన కతనానికి స్పందించి న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, ఖానాపూర్ మండలం లోని బోడిగే తండా, బద్రు తండా, బండ మామిడి తండా, కోమటిపల్లి తండా, అయినపల్లి పాఠశాల లను సందర్శించి పిల్లలతో మధ్యాహ్నం భోజనం చేసారు, పిల్లల అభ్యసన సామర్థ్యలు పరిశీలించి తగిన సూచనలు చేసారు తరువాత, అన్ని రికార్డులు పరిశీలించి లేని పిల్లల పేర్లు తొలగించి వారం లోగ రిపోర్ట్ సబ్మిట్ చేయాలని సూచించారు .పిల్లల సంఖ్య పెంచుకోవాలని లేనిచో ఇతర చోట డెప్యూటేషన్ పంపిస్తానని తెలిపారు., ప్రభుత్వం, అధికారులు ఉన్నదే గిరిజనుల పిల్లల సంక్షేమం కొరకు వారికీ ఎలాంటి నష్టం వాటిల్లిన సాహించేది లేదని హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో ఎస్ఆర్పి గంగయ్య, ఇతరులు పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మెలో కార్మిక లోకం వేలాదిగా పాల్గొనండి

**తొవ్వ,గార్ల జూలై 03బీ**



కార్మీకుల తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్న హక్కులను కాపాడేందుకు ఈ నెల 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కోరారు.సిఐటియు కార్యాలయం లో గురువారం బండ్ల అప్పిరెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ మండల సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట.ఉపేందర్,మండల కన్వీనర్ కందునూరి.శ్రీనివాస్,యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. వెంకటయ్య, రాష్ట్ర నాయకులు పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నార్ణు.

# శంకరమ్మకు ఘన నివాళి

**తొవ్వ,గార్ల జూలై 03బీ**



గార్ల మండల కేంద్రంలోని జీవంచిపల్లి కి చెందిన శ్రీరామోజు శంకరమ్మ (87) గురువారం మృతి చెందారు. ఆమె మృతితో జీవంచిపల్లిలో విషాధచాయలు అలుముకున్నాయి.మృతురాలు కి పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు నివాళ్ళు అర్పించారు. శంకరమ్మకు నలుగురు కుమారులు, ఒక కూతురు సంతానం కూతురు ధనలక్ష్మి సీసీ గా విధులు నిర్వహిస్తున్నారు.

# ఖర్గే సభ విజయవంతానికి చర్యలు వేగవంతం

## - పాలకుర్తిలో కాంగ్రెస్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నేతృత్వంలో నాయకులకు దిశానిర్దేశం..

**తొర్రూరు జూన్ 3**

పాలకుర్తి మండల కేంద్రంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక కీలక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు. రేపు (జూలై 4) హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది..ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిల్ల శ్రీను బాబు పల్లె శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై, కార్యకర్తల ఉత్సాహాన్ని మరింత పెంచేలా ప్రేరణ ఇచ్చారు..ఈ సందర్భంగాఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..జాతీయ నాయకుడు ఖర్గే గారి సభ మన రాష్ట్రానికి, పార్టీ భవిష్యత్తుకు ఎంతో కీలకమైంది. ఇది కేవలం ఒక సభ మాత్రమే కాదు, ఇది ప్రజలతో మమేకమయ్యే మహా సమ్మేళనం. ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌కు చేరుకొని సభ విజయవంతం చేయాలి..వారు సూచించిన ముఖ్య విషయాలు: ప్రతి గ్రామం నుంచి నాయకులు తప్పక పాల్గొనాలి. బస్సుల ద్వారా కార్యకర్తల రవాణా ఏర్పాట్లపై సమీక్ష. శాఖాగత సమన్వయం కోసం బాధ్యతల విభజన. మండల స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పరచాలి. నాయకులు, యువజన కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు విస్తృతంగా పాల్గొనాలని పిలుపు..దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ.తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి ఇది ఒక ట్రైలర్ లాంటి సభ. ఖర్గే నాయకత్వం, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గడ్డకట్టిన రాజకీయ వాతావరణాన్ని కాంగ్రెస్ మళ్లీ కదిలించనుంది. అందుకు ప్రతి కార్యకర్త తనవంతు కృషి చేయాలి..పల్లె శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇది మనకు పార్టీ పునర్నిర్మాణానికి ఆరంభం. ఖర్గే గ నాయకత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే వేదిక. పాలకుర్తి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలి..ఈ సందర్భంగా కార్యకర్తలలో ఉత్సాహం కనిపించింది. నాయకులు తాము తీసుకునే బాధ్యతల పట్ల స్పష్టతతో ఉన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు తుది దశలో ఉన్నాయి.

# లోకల్ బాడీ.... (మొదటిపేజీ తరువాయి)

అందుకు కసరత్తు సైతం మ్మొదలుపెట్టింది. ఇక ఇటీవల హైకోర్టు తీర్పుతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం అయింది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేయటంతో ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సమరానికి సిద్ధమవుతున్నారు.

**కాంగ్రెస్ దృష్టి...**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈనెల 4న హైదరాబాద్ కు రానున్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి కార్యకర్తల స మావేశంలో ఆయన పాల్గొని దిశా నిర్దేశనం చేయనున్నారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయడానికి నాయకులకు కార్యకర్తలకు పలు సూచనలు చేయనున్నారు. స్థానిక సమరానికి అధికార కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతోంది.ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా సత్తా చాటి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని, కార్యక ర్తలను పార్టీ పెద్దలు అప్రమత్తం చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పార్టీ నా యకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అన్ని స్థానాల్లో పార్టీ జెండా ఎగురవేయాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారుఈ మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి గ్రా మస్థాయి నుంచి కార్యకర్తలను ఖర్గే సభకు తరలించేందుకు నాయకులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పీసీసీ ఇంచార్జి లుజిల్లాల్లో పర్యటించి ఈనెల 4న జరిగే సభ పై దిశా నిర్దేశం చేశారు. పార్టీని ఉమ్మడి జిల్లా పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరింత బలోపేతం చేయడంతో పాటు నిర్మాణం చేసే దిశగా పిసిసి అడుగులు వేస్తున్న క్రమంలో జిల్లాలో పార్టీ పదవులు ఆశిస్తున్న నేతలు కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన



మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖర్గే సభకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కదిలి వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మన జిల్లాకి చెందిన నేతలు తమకు కేటాయించిన జిల్లాలో పర్యటించడమే కాకుండా తమ ప్రాంత పరిధి నుండి కార్యకర్తలను తరలించే దిశగా ప్రయత్నిస్తున్నారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రెండు రోజులుగా పార్టీ సమావేశాలు జరుగుతున్నాయి.సభకు ఇక్కడి నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ ఇక్కడే మకాం వేసి కార్యకర్తలను సభకు సన్నద్ధం చేస్తున్నారు. సుడా చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ ప్రాంతం నుండి నాయకులతో సమావేశమయ్యారు. పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు కూడా పార్లమెంట్ పరిధిలోని నాయకులతో సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని ఖర్గే సభకు కావలసిన ఏర్పాట్లకు హామీ ఇచ్చారు. మొత్తంగా ఖర్గే సభ అనంతరం గ్రామస్థాయిలో కార్యకర్తలు, నాయకులు రెట్టింపు పని చేసేందుకు సిద్ధం చేయాలని పార్టీనిర్ణయించింది.

# పెద్ద రైల్వే స్టేషన్‌లో పోలీసుల స్పెషల్ డ్రైవ్



**ఏలూరు, జూలై 3 :** గురువారం ఉదయం ఏలూరు నగరంలోని పెద్ద రైల్వే స్టేషన్ లో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ఐజి రవికృష్ణ ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఈగల్ టీం ఈగల్ టీం ఎస్పీ నాగేశ్వరరావు ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఆర్పిఎఫ్ జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు. కోరమండల్ ఎక్స్ప్రెస్ రైలులో ఆపరేషన్ విజయ పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఈగల్ టీం ఐజి రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ టీం ప్రారంభించిన అప్పటినుండి ఇప్పటివరకు 21736 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు ఏజెన్సీ ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించామని డ్రోన్ సహాయంతో సాగు చేస్తున్న పంటను గుర్తించి వాటిని నాశనం చేస్తున్నామని తెలియజేశారు స్థానికంగా ఉన్న ప్రజలకు గంజాయి సాగు నేరమని వాటిని చేస్తే చట్టపరమైన కఠిన చర్య తీసుకుంటామనిఇప్పటికే అవగాహన కల్పిస్తున్నామని కొందరిపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు ఈగల్ టీం 370 గ్రామాలపై ప్రత్యేకంగ ఉంచిందని వారిలో అనుమతులుగా ఉన్న 359 మందిపై కూడా నిఘా పెట్టిందని ఆయన అన్నారు. ఇక్కడ ఉన్న వీరికి ప్రత్యామ్నాయ పంటలు పెంచుకునేందుకుగాను విత్తనాల సరఫరాను కూడా ప్రభుత్వమే చేస్తుందని ప్రభుత్వం తరపున ఈగల్ టీం చేస్తుందని తెలిపారు. ఈగల్ టీం ముఖ్య ఉద్దేశం మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దటమేనని అందుకు కావలసిన అడుగులను ఈ విభాగం వేస్తుందని ఆయన స్పష్టం చేశారు. డ్రోన్ల సహాయంతో పోలీసింగ్ నిర్వహించడంతో కొంత ఈ సాగు చేసేవారిలో పూర్తిస్థాయి భయం ఏర్పడిందని ఆయన తెలిపారు అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి పంటను పూర్తిగా ధ్వంసం చేసినప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి ఒరిస్సా నుండి చిన్నచిన్న మొత్తాలలో గంజాయిని సరఫరా చేస్తున్నట్లు తాము గుర్తించామని వీటిని నిర్మూలించేందుకే రైళ్లల్లో ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని ఆయన మరో మారు స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణా వాటి నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసిందని ఎవరైనా అనుమానితులు ఉన్న అనుమానం వచ్చిన వెంటనే 1972 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే ఈగల్ టీం ఇంకొంచెం ముందడుగు వేసి గంజాయి అక్రమ రవాణా దారుల ఆస్తులను సైతం జప్తు చేస్తుందని ఈ ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతుందని కొంతమంది ఆస్తులు ఎప్పటికి జప్తు చేశామని కూడా ఆయన తెలిపారు ఎన్ డి పి ఎస్ యాక్ట్ చాప్టర్ 5 ప్రకారం ఈ కేసులో నమోదు చేస్తున్నామని మరో పదహారు మంది పై కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఇక వలస కూలీల విషయానికి వస్తే కొందరు వలస కూలీలు వచ్చి వెళ్లే సమయాలలో వారు పనిచేసే యజమానులు వారి సామాగ్రిని తరచుగా తనిఖీ చేస్తూ ఉండాలని ఏమాత్రం అనుమానం వచ్చిన వెంటనే 1972 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఆపరేషన్ విజయలో భాగంగా ఈగల్ టీం ఏలూరు జిల్లా పోలీసులు జి ఆర్ పి ఆర్ పి ఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించామని తెలియజేశారు. ఏలూరు జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేసేందుకు తాము పూర్తిగా కృషి చేస్తున్నామని ఆయన తెలియజేశారు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అనేక పద్ధతులలో అవగాహన కార్యక్రమాలు చేపట్టామని కూడా ఆయన తెలిపారు. ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు 20 కేసులు నమోదు చేశామని వాటిలో 700 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని 45 మందిని అరెస్టు చేసి 11 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. ఎవరిపైన నా అనుమానం ఉంటే వెంటనే 112 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు వారి వివరాలను గోపిక ఉంచుతామని కూడా ఆయన తెలిపారు. విద్యార్థులకు గంజాయిని సరఫరా చేసే వ్యక్తుల వివరాలు తెలిసినట్లయితే తల్లిదండ్రులు వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కూడా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెండో పట్టణ సీఐ అశోక్ కుమార్ మూడో పట్టణ సిఐ కోటేశ్వరరావు ఎక్సైజ్ సీఐ ధనరాజు జి ఆర్ పి డి ఎస్ పి రత్నరాజు రైల్వే లైన్ ఇన్స్పెక్టర్ ఎంబి దుర్గారావు ఏలూరు జి ఆర్ పి ఎస్సై సైమన్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ బెన్నీ ఆర్పిఎఫ్ ఎస్ఐ ధనుష్ ఏఎస్ఐ వివి రత్నం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏసీబీ విచారణకు ఐఏఎస్... (మొదటిపేజీ తరువాయి)

కేబినెట్ అనుమతి లేకుండా నిధులను బదిలాయిం చినందుకు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూడా ఇప్పటికే రెండు సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. జూన్ 16న కేటీఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తోంది. ఎఫ్ఈవో కంపెనీకి దాదాపు రూ.45 కోట్లు 71 లక్షల నగదును బదిలీ చేశారు. వాటికి సంబంధించే మూడో సారి అరవింద్ కుమార్‌ను విచారణకు పిలిచి ఏసీబీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తోంది. అయితే రెండు సార్లు కేటీఆర్‌ను విచారణ జరిపిన సమయంలో ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని గతంలో అరవింద్ కుమార్‌ను ప్రశ్నించారు. అలాగే అరవింద్ కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా కేటీఆర్‌ను కూడా ప్రశ్నించారు. ఇక రెండో సారి కేటీఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ప్రస్తుతం ఐఏఎస్ అధికారిని ఏసీబీ ప్రశ్నిస్తోంది.

## ఎయిర్ ఇండియా విమానాల్లో ఆందోళన కలిగిస్తున్న సాంకేతిక సమస్యలు

**న్యూ డిల్లీ జూలై 3**

టాటా గ్రూప్ ఆధీనంలో నడుస్తున్న దేశీయ ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా విమానాల్లో సాంకేతిక సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత ఈ సమస్యలు మరింత తీవ్రతరమయ్యాయి. తాజాగా అమెరికా వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ రకానికి చెందిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని వియన్నా లో నిలిపివేయాల్సి వచ్చింది.డ్రీమ్‌లైనర్ రకానికి చెందిన %ూ×%103 విమానం జులై 2న ఢిల్లీ నుంచి వాషింగ్టన్ డీసీకి బయల్దేరింది. మార్గం మధ్యలో ఇంధనం నింపుకునేందుకు వియన్నాలో ఆగింది. స్టాప్‌ఓవర్ సమయంలో సాధారణ తనిఖీల్లో నిర్వహణ సమస్య తలెత్తింది. దీంతో ముందు జాగ్రత్తగా విమాన ప్రయాణాన్ని అధికారులు రద్దు చేయాల్సి వచ్చింది. ప్రయాణికులకు అక్కడే హోటల్ వసతి కల్పించినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒకరు తెలిపారు. ఆ తర్వాత వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు విమానంలో సాంకేతిక సమస్య కారణంగా వాషింగ్టన్ నుంచి వియన్నా మీదుగా ఢిల్లీకి రావాల్సిన %ూ×%104 విమాన సేవలపై తీవ్ర ప్రభావం పడింది. ఆ సర్వీసును కూడా అధికారులు రద్దు చేశారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులకు పూర్తి వాపస్ అందిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.కాగా, గతనెల 12న డ్రీమ్‌లైనర్ రకానికి చెందిన ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయల్దేరి విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిపోయింది. ఈ దుర్ఘటనలో దాదాపు 272 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

### విదేశాల్లో మెడికల్ కోర్సు పూర్తిచేసిన

## విద్యార్థులపై పోలీసులతో దాడులు

**ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించిన జగన్**

**అమరావతి జూలై 3**

విదేశాల్లో మెడికల్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయిస్తారా అని చంద్రబాబును జగన్ ప్రశ్నించారు. ఎన్ఎంసీ ) గైడ్‌లైన్స్ ప్రకారం వాళ్లంతా ఇక్కడ ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణులైన తరువాత, ఇక్కడే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసినా, ఎందుకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వడం లేదు అని నిలదీశారు. ఇది కేవలం ఒక ఫార్మాలిటీ అయినా, ఇది ఇవ్వకుండా ఎందుకు వేధిస్తున్నారు? ఇదేనా మీ పరిపాలన? మీరు చేస్తున్న తప్పులను ఎత్తిచూపితే వారిపై పోలీసులతో దాడులు చేయిస్తారా అని ప్రశ్నించారు. గడిచిన ఏడాది కాలంగా వారిపై వివక్ష చూపుతూ, ఇంటర్న్‌షిప్ పేరుతో దీర్ఘకాలం వెట్టిచాకిరి చేయించుకుంటూ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లాభం చేకూర్చేలా, ఉద్దేశ పూర్వకంగా వీరికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) నంబర్ ఇవ్వకపోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ పిల్లలను డాక్టర్లుగా చూడాలని తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి విదేశాలకు పంపిస్తే, ఆ పిల్లలు కష్టపడి చదువుకుని కోర్సులు పూర్తిచేశారు. అలాంటి వారిని అంటరాని వారిగాచూస్తూ, వారి కెరీర్‌ను నాశనం చేయడం ఎంతవరకు సమంజసం? వారిని నిరుత్సాహపరచాలన్నది మీ ప్లాన్‌లో భాగం కాదా అని నిలదీశారు.డాక్టర్లు కావాలనుకుంటున్న పిల్లలు విదేశాలకు వెళ్లి చదువుకునే ఇబ్బందుల్లేకుండా, ఇక్కడే, మన రాష్ట్రంలోనే, ప్రభుత్వరంగంలో 17 కాలేజీలను, వాటిద్వారా 2,550 సీట్లను తీసుకు వచ్చేలా మా ప్రభుత్వం పనులు చేసి, అందులో ఐదు కాలేజీలను ప్రారంభించిందని వైఎస్ జగన్ గుర్తుచేశారు. మిగిలిన కాలేజీలను కూడా పూర్తిచేసే స్థాయికి తీసుకువెళ్తే, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా అడ్డుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సీట్లు కేటాయిస్తే, వాటిని వద్దు అన్న ప్రభుత్వం, దేశ చరిత్రలో మీది మాత్రమే కాదా అని మండిపడ్డారు. మీ అవినీతి కోసం స్కామ్‌లు చేస్తూ ఆ కాలేజీలను ప్రయివేటీకరించే కుట్ర చేస్తున్నారరని ఆగ్రహంవ్యక్తం చేశారు. పులివెందుల మెడికల్ కాలేజీకి ఎన్ఎంసీ కేటాయించిన సీట్లను కూడా వద్దు అంటూ తిరిగి లేఖ రాసి, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు దేశం కాని దేశం వెళ్లి అక్కడ ఖర్చులు తగ్గించుకుని, కష్టపడి కోర్సులు పూర్తిచేసి వస్తే, వారికి పీఆర్ నంబర్ ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నారు. పైగా అడిగితే పోలీస్ స్టేషన్‌లో వేశారు. తల్లిదండ్రులపైనా, విద్యార్థులపైనా ఇంత పగ ఎందుకు చంద్రబాబూ అని ప్రశ్నించారు. ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారికి వెంటనే రిలీవింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, ఎన్ఎంసీ గైడ్‌లైన్స్ ప్రకారం ఎఫ్ఎంజీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వీరికి వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ప్రమాద బీమా పాలసీపై

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో**

**మరణించిన వారికి బీమా కంపెనీలు పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదు**

**న్యూ డిల్లీ జూలై 3**

ప్రమాద బీమా పాలసీపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో మరణించిన వారికి బీమా కంపెనీలు పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళ్తే..2014 జూన్ 18న కర్ణాటకలోని మల్లసంద్ర గ్రామానికి చెందిన ఎన్ఎస్ రవీష్ తన కుటుంబంతో కలిసి కారులో ప్రయాణిస్తున్నాడు. ఆ సమయంలో మలనహళ్లి సమీపంలో అతివేగం కారణంగా వాహనం అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రవీష్ అక్కడికక్కడే మరణించాడు.రవీష్ భార్య, కొడుకు, తల్లిదండ్రులు కలిసి రూ. 80 లక్షల బీమా పరిహారం కోరారు. అయితే, పోలీసులు దాఖలు చేసిన చార్జ్‌షీటులో అతను నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. దీనిపై మోటార్ యాక్సిడెంట్ ట్రిబ్యునల్ కూడా కుటుంబానికి పరిహారం ఇవ్వడానికి నిరాకరించింది. తర్వాత, వారు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. టైరు పేలినందువల్లే ప్రమాదం జరిగిందని తమ వాదనలు వినిపించారు. కానీ నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్టు ఆధారాలు ఉండడంతో వారి వాదనలను కోర్టు తిరస్కరించింది.ఈ కేసు చివరకు సుప్రీంకోర్టుకు వెళ్లింది. జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ ఆర్ మహాదేవన్‌ల ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించి.. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు బీమా డబ్బులు రావని పేర్కొంది. బీమా చేసినా కూడా జరిగిన ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణం అయితే సదరు కంపెనీలు బీమా డబ్బులు చెల్లించనక్కర్లేదని కోర్టు స్పష్టం చేసింది. వాహనం నడిపేటప్పుడు బాధ్యతతో వ్యవహరించకపోతే.. ప్రమాదాలే కాకుండా బీమా ప్రయోజనాలూ కోల్పోవాల్సి వస్తుందని వివరించింది.

### జస్టిస్ శ్రీనివాస్ రెడ్డిని సోషల్ మీడియాలో ట్రోల్..

## బెంచ్ మీదనే స్పందించిన జస్టిస్.

**సారీ స్టేట్ ఆఫ్ అఫైర్స్' అంటూ వ్యాఖ్య**

**అమరావతి, జులై 3**

ఏపీ హైకోర్ట్‌లో బెంచ్ మీదనే న్యాయమూర్తి జస్టిస్ కె శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పల్నాడు జిల్లా రెంటపాల్లలో జగన్ పర్యటన సందర్భంగా ఆయన కారు కిందే పడి సింగయ్య అనే వృద్ధుడు మృతి చెందారు. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో జగన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసులను కొట్టి వేయాలంటూ మాజీ సీఎం హైకోర్టును ఆశ్రయించారు. గత వారం సింగయ్య కేసులో జగన్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. దీంతో ఈ వ్యవహారంలో జస్టిస్ శ్రీనివాస్ రెడ్డిని సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు.

### బౌద్ధ సంప్రదాయం ప్రకారమే

# కొత్త దలైలామా ఎంపిక..

**చైనా పాత్ర ఏం ఉండదన్న టిబెట్ ఆధ్యాత్మిక గురువు..**

**న్యూ డిల్లీ జూలై 3**

బీకొత్త దలైలామాను ఎన్నుకుంటామని చేసిన చైనా చేసిన వ్యాఖ్యలపై 14వ టిబెటన్ బౌద్ధ ఆధ్యాత్మిక గురువు దలైలామా టెన్జిన్ గ్యాట్సో అలియాస్ లామా థోండుప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 15వ దలైలామా ఎంపిక 600 సంవత్సరాల పురాతన బౌద్ధ సంప్రదాయాల ఆధారంగానే జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తన ట్రస్ట్ గాడెన్ ఫోడ్రాంగ్ తీసుకుంటుందని.. ఇందులో చైనా పాత్ర ఏం ఉండదని స్పష్టం చేశారు. దలైలామా 90వ పుట్టినరోజు నాలుగు రోజుల ముందు ప్రారంభమైన టిబెటన్ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దలైలామా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలో చైనాతో కొత్త ఘర్షణలకు దారి తీసినట్లుగా పేర్కొంటున్నారు.

**జోక్యం చేసుకునే హక్కు ఎవరికీ లేదు..**

దలైలామా విడుదల చేసిన ఓ ప్రకటనలో బౌద్ధ సంప్రదాయాల ఆధారంగా తదుపరి దలైలామాను గుర్తించే హక్కు గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని అన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకునే హక్కు మరెవరికీ లేదని స్పష్టం చేశారు. దలైలామా సంస్థను కొనసాగించాలని ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న టిబెటన్లు, టిబెటన్ బౌద్ధుల నుంచి నాకు వివిధ మార్గాల ద్వారా సందేశాలు వచ్చాయని.. దలైలామా సంస్థను కొనసాగించాలని తాను ధ్రువీకరిస్తున్నానన్నారు. తన తర్వాత దలైలామా సంస్థ కొనసాగుతుందని స్పష్టం చేశారు. గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్ టిబెటన్ బౌద్ధ సంప్రదాయాల అధిపతులు, దలైలామాల వంశానికి సమగ్రంగా అనుసంధానించబడిన, ప్రమాణం చేసిన నమ్మకమైన ధర్మ పరిరక్షకులను సంప్రదిస్తుందని చెప్పారు. ఇది సంప్రదాయం.. ప్రకారం శోధన, గుర్తింపు ప్రక్రియను పూర్తి చేస్తుందని తెలిపారు.

**చైనాలో జన్మించిన వ్యక్తి వారసుడు కాలేడు**

దలైలామా తన వారసుడు చైనా వెలుపల జన్మించాలని అన్నారు. బీజింగ్ నుంచి ఎంపిక చేసిన వ్యక్తిని ఎవరినైనా తిరస్కరించాలని ఆయన సూచించారు. దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు జూన్ 30న ధర్మశాల సమీపంలోని మెక్లియోడ్‌గంజ్‌లోని ప్రధాన ఆలయమైన సుగ్లగ్‌ఖాంగ్‌లో ప్రారంభమయ్యాయి. అదే సమయంలో లామా థోండప్‌ను వేర్పాటువాదిగా భావించే చైనా, శతాబ్దాల నాటి ఆచారం ద్వారా బీజింగ్ వారసుడి గుర్తింపును ఆమోదిస్తుందని చెప్పింది. టిబెటన్ సంప్రదాయంలో, ఒక సీనియర్ బౌద్ధ సన్యాసి ఆత్మ అతని మరణం తర్వాత ఒక పిల్లల శరీరంలో పునర్జన్మ పొందుతుందని నమ్ముతారు. దలైలామా వెబ్‌సైట్ ప్రకారం.. జూలై 6, 1935న ప్రస్తుత క్వింఘై ప్రావిన్స్‌లోని ఒక రైతు కుటుంబంలో లామో థోండప్‌గా జన్మించిన 14వ దలైలామా. రెండేళ్ల వయసులో అలాంటి పునర్జన్మలలో ఒకరని గుర్తించారు.

**మా నిర్ణయం చెల్లుబాటు అవుతుంది: చైనా**

చైనా దలైలామా వారసత్వ ప్రణాళికను తిరస్కరించింది. ఏదైనా భావి వారసుడికి తమ ఆమోదం ఉండాల్సిందేనని చెబుతున్నది. ఇది చైనా పాలక కమ్యూనిస్ట్ పార్టీతో టిబెటన్ బౌద్ధమతానికి దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం కొత్త అధ్యయంగా మారబోతున్నది. దలైలామా వారసుడు మతపరమైన సంప్రదాయాలు, చట్టాలకు అనుగుణంగా దేశీయ గుర్తింపు, బంగారు కలశం ప్రక్రియ, చైనా ప్రభుత్వ ఆమోదం సూత్రాలను అనుసరించాలని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు. 1959లో కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ నేతృత్వంలోని చైనా దళాలు టిబెట్‌ను ఆక్రమించుకున్న తర్వాత.. టిబెటన్ల పెద్ద సమూహంతో కలిసి భారత్‌ను ఆశ్రయించి దలైలామా ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. దలైలామా అప్పటి నుంచి ధర్మశాలను తన నివాసంగా చేసుకున్నారు. ఇది బీజింగ్‌కు మింగుడుపడని అంశంగా మారింది. ఆయన ఉనికి చైనా, భారత్ మధ్య వివాదంగా మిగిలిపోయింది. టిబెటన్ స్వయంప్రతిపత్తి కోసం పోరాటం ఆయన వారసుడు సైతం కొనసాగించాల్సిన పరిస్థితి ఉన్నది. అయితే వారసత్వంలో జోక్యం చేసుకోవడం మానేయాలని, మత స్వేచ్ఛను గౌరవించాలని చైనాను కోరుతూనే ఉంటుందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. టిబెట్ ప్రజలు చైనా ఎంచుకునే వారసుడిని అంగీకరించరని టిబెట్ అధ్యేడు పెన్పా షెరింగ్ సిక్యోంగ్ అన్నారు. టిబెట్ లోపల, వెలుపల ఉన్న టిబెటన్లు జాతీయ ఐక్యతను కాపాడుకోవడానికి, దలైలామా గొప్ప కోరికలు, ఆకాంక్షలు ఆకాంక్షలను నెరవేర్చడానికి హృదయపూర్వకంగా సహకరించాలని ప్రతిజ్ఞ చేశారని ఆయన అన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146